పండరి రగడ

శ్రీ పండరిపురినాథుని మంజులశ్రీపాదములర్చించి ముదంబున విరోధికృతు నంవత్సరమందున వరంబయిన కార్తికమాసంబునఁ జంద్రభాగ నిర్మలతీరంబున, జరిగిన శ్రీ కృష్ణుని వైభవమును, బొగడుటకును బ్రహ్మకైన శక్యంబుగాదు మఱి దివ్యములగు బహుదేవస్థలములు, బహుళములగు హరి భజనమఠంబులు, విలువలేని బలుచలువ చప్పరాల్, లలితములగు భక్తులమందిరములు, రాధాకృష్ణుల రామాలయములు, సాధు సమూహాహ్లాదపటంబులు, కడు సుందరముగఁ గట్టినమేడలు, చెన్నుమీఱెడు నన్న సత్రములు, నంద మొప్పజెలువొందెడు వీధులు, పరిమళకుసుమ విఫణి మార్గంబులు, రామరామయను, రామశుకంబులు, నీమముమదిలో నిల్పినసాధులు, బలువిద్యల నార్జించిన ధీరులు వేదాధ్యయనాన్వీత భూసురులు, వాణిజ్యంబునవఱలు వైశ్యులు పరశురామని భబలులగురాజులు, దనుజవిదారునిఁ దలచెడి శూద్రులు, పూలతోటలద్దాలమేడలు, శ్రీకరములు దులసీదళవనములు, జపతపంబులను జరుపుమహాత్ములుగలుగుచంద్రభాగా తీరంబునవచ్చెడి జనములఁ జెప్పశక్యమే ? సప్తవారిధులు పొంగినట్లుగా, బలుభూములఁగల భక్తజనంబులు, పతాకలను వెనజేతఁ బట్టుకొని పాండురంగనామమును స్మరించుచు, నదులుస ముద్రునిఁ జేరినట్లుగా, గార్తిక శుద్ధైకాదశి దినమున గడురయమున వేంచేసివచ్చిరి. చంద్రభాగలో స్నానముఁ జేసి జయము జయంబని రంగనిబొగడిరి. వచ్చెడి సాధులు, నిల్చిన సాధులు, హెచ్చుగ హారతులిచ్చెడి సాధులు, దండము బెట్టెడి దాసవర్యులు, వారికివీరు వీరికివారు సాష్టాంగంబులు సల్పెడివారు గురువులగొని యాడెడి సచ్ఛిష్యులు, శిష్యుల దీవించెడి సద్గురువులు, బ్రహ్మనిష్ఠగల బ్రహ్మచారులు, జనకుబోలు గృహచర్యాధికులు, వాల్మీకిఁబోలిన వానప్రస్థులు, రామానుజుఁ బోలిన సన్న్యాసులు, జడభరతుని బోలిన సుజ్ఞానులు, వ్యాసునిబోలు పురాణవేత్తలు

Scanned by CamScanner

శుకునింబోలిన శుద్ధచరిత్రులు, బృహస్పతి ప్రతిమానసూరులు దివ్యదృష్టి గల దిగంబరులును నెటుచూచిన నొక క్రోసెడి దూరం బిసుక వేసినను రాలకుండగా సాధుజనంబులు సభలుదీర్చిరి, పాండురంగమృదు పాదాంబుజములు మానసముల నిర్మలముగ నిల్పిచేసెడి భజనలు చెప్పశక్యమే ? తాళంబులు వాయించు హస్తములు. శ్రీపతినే వీక్షించు కన్నులు నారాయణ ధ్యానాధి కమనములు, ధణాధణాయను మృదంగవాద్యములు, వీనులకింపగ వీణారవములు ఖంగుఖంగుమను కంచు తాళములు, వెలుగునకై పట్టెడిదివిటీలును. నీవిధమున నేకాగ్రమనంబుల సాధులొనర్చెడి భజనలు చూడఁగ సుజ్ఞానము వైరాగ్యము, మోక్షంబష్టాదశ సుపురాణసారము, సప్తకోటి మహామంత్రార్థము లొక్కవిధంబున దేహంబులతో, నిలిచినట్లుగా, దోచెనక్కడ నమరావతియో ? యలకాపురమో ? శివునిపురమొ ? వైశ్వానరు నగరమో ? వాయులోకమో ? వరుణపట్టణమొ ? వేదమూలమో ? శ్రీ వైకుంఠమొ ? యన బొలుపెసఁగుచు నొప్పెనక్కడ, నిట్లు భజన మొనరించుకాలమున, నైదుస్టేషనుల దొరల్, దొరలు పండరిపురిజేరిరి పండరికిప్పుడు పోవగవలదని యతికఠినముగానాజ్ఞాపించిరి. చంద్రభాగకునుదూర్పుదిక్కున, భళీభళీయన భక్తులందరును బాండురంగనింబొగడదొడంగిరి. పాండురంగ ! పండరిపురినాథా । జ్ఞానభక్తి వైరాగ్యదాయక ! నారద వీణానాదవినోదా ! పుండరీ కవాక్పుండరీ కనుతగోకులేశ ! సద్గుణగణనిలయా ! బృందారణ్యానందవిహారా ! కంసమర్దనా ఘోషవిదూరా ! మురసంహర ! శంకరనుతచరితా ! కరుణాకర ! భాస్కరనిభతేజా ! శరణాగత రక్షణబిరుదాంకా! దేవకిసుత ! వసుదేవతనూజా ! రావణాది దుర్ణయదను జసంహారా ! నరమృగరూప ! వనాట చయావన ! యశోదపట్టీ ! నందనందనా ! నృగభూపాలకశాపవిమోచన ! ధేనుకబకచాణూరమర్దనా ! సకలేశ్వర ! గోపీహృచ్చోరా ! జరాసంధ సంహారకారణా ! బాణాసురకరబలవిదారణా ! సత్యాహృదయాబ్జాతదినేశా ! రుక్మిణీమనస్సరసిజభృంగా ! కాళిందీ హృదయేశముకుందా ! దామోదర ! సుందరఘనదేహా ! పండరిపురిలో

Scanned by CamScanner

గృపాభారమున నిటుకరాతిపై వితలనామమున చేతులు నడుమునఁ జేర్చియుంచుకొని చేత నరక్షణ జేయగబూనిఁ కలియుగ మందున వేల సాధువుల జ్ఞానదేవుని, నామదేవునిఁ దుకారామును, గణేశనాథుని, రోహిదాసుని, జోకామేళుని, రాకావరు, గోరా కుంభారుని, నరహరి, సక్కు జనా భాయిలను సామంతుని, నిస్సంగు, గబీరుని, బానుదాసు, నింభారాజాదుల, రక్షణ జేసిన వాడ వనుచు మేమీ క్షణమునఁ బ్రార్థించు చుంటిమని, యెనిమిది దినములు, నేకరీతిగా భజనలు చేయఁగ భక్తవత్సలుడు కరుణించెను, సర్కారు వోయెను, సెలవాయెను, దులసీ వరదాముని ఘనమగు కోవెల దరవాజాల్ తెఱచిరి. అప్పుడు సాధులు కుప్పలు గూడియుఁ జంద్రునిఁ గనిన సముద్రము భంగిని,వాడు పైరుల కు వర్షము రీతిగ, బహుళానందం బొందిన వారై దేవాలయమున బ్రవేశించియు, నిటుకరాతిపై నిల్చిన రంగని, గాఢాలింగ నమాచరించిరి. పరాత్పరు నిరూపము గన్పించెను. భాస్కరునేలిన ప్రకాశంబుతోఁ జంద్రుని కెనయగు చల్లఁ దనముతో దర్పణములను బోలిన చెక్కులతో, నళిన నిభములగు నయనంబులతో ఁదిల పుష్పమువలెఁ జెలఁగు నాసికతో, సత్యజ్ఞానానందయుతుండై వర్ణనజేయగ నాదిశేషునకు వశముగాని సుందర దేహముతో దర్శనమీయఁగఁ దప్పక చూచిరి. బద్ధులైన సంసారులకప్పుడు బ్రహ్మానందంబుద్భవిల్లెను దాపత్రయములు దగ్ధమాయెను, నరిషడ్వర్గము పరువులెత్తెను. మూడీషణములు గోడుగుడిచెను దమోరజస్సులు దాఁగిపోయెను నష్టకష్టములు నష్టమాయెను ఁ బాపారణ్యముభస్మమాయెను, రాగమదఁ గివైరాగ్యమబ్బెను. భోగవాంఛవిడిపోవ దొడగెను. ప్రపంచచింతలు బాసిపోయెను, నిద్రాహారాల్ నిల్చిపోయెను. నిట్టివైభవముఁబండరిపురి విరోధికృతు సంవత్సరమందున వరంబైన కార్తీక మాసంబున జూచిన మనంబునఁజోద్యకరముగాఁ బూడివాడయను పురి నివసించుచు

Scanned by CamScanner

సాధుజనులశ్రీ పాదరేణువై, ధరమొవ్వవేంకటదాసాహ్వాయమున, వెలయువాం
డ శ్రీ విఠలునికృపచే రచియించితి నీరగడను సతతము పఠియించిన
నిష్పాపులయ్యెదరు పాండురంగపద భక్తి గల్గును. జన్మబంధములు
సడలిపోవును, రామరామ శ్రీరామనృపాలా సీతామానస కుముద మృగాంకా
।తాటకేయ ప్రాణాంతకరూపా । హరిహయ ముగ్ధసుతాంతకబాణా ।
వానరసహితా ।వార్ధిబంధనా । రావణఘుటకర్ణాది సంహరా । సీతాన్వితా
పూతచరిత్రా। యఘువినాశనా। యఖండవైభవా। మొవ్వ వేంకటాఖ్యదాసపోషకా
శ్రీ వేణుగోపాల నమస్తే నమస్తే నమః 111

(**ఇది శ్రీ స్వామి యిరువదియొకటవ సంవత్సరమునందలి కవిత్వము**)